**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30.08.2018.**

# పర్సు దొంగతనం కేసులో నిందితుడికి 3 నెలల జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.109/2018 సెక్షన్ 382 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ హనుమాన్‌పేటకు చెందిన తానేరు అచ్చిబాబు (24)పై ది.30.08.2018న 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న నిందితుడు ది.05.05.2018న రాత్రి సుమారు 12.30 గంటల సమయంలో విజయవాడ తాలూకా కార్యాలయం వద్ద ఉన్న బస్‌స్టాపు వద్ద నిలబడి ఉన్న ఒక వ్యక్తి జేబులో నుండి నగదు కలిగిన పర్సును లాక్కుని పారిపోవడం జరిగింది. జరిగిన సంఘటనకు సంబంధించి బాధితుడు కాసర్ల రవీంద్రరెడ్డి గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తులో భాగంగా నేరానికి పాల్పడిన నిందితుడు అచ్చిబాబును గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితుడైన అచ్చిబాబుపై నేరం రుజువు కావడంతో 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి జి.వెంకటేశ్వర్లు గారు నిందితుడికి 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---